మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 360 మంగళవారం 20 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## సమస్యను పరిష్కరించండి



3లో..

### డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా..

# లోకేశ్ సీరియస్

- కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు
- జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా
- ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీసులు జారీ చేయాలి
- నారా లోకేశ్



మన గళం, విశాఖపట్నం : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. నిన్నటి వరకు.. డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మరోవైపు.. విశాఖపట్నంలో నేడు జరగాల్సిన డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు. మరోసారి ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖపట్నం డిప్యూటీ మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే.. 54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.



### బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై

## ప్రధాని ఆందోళన

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆయన ఎముకలకు క్యాన్సర్ కణాలు వ్యాపించాయని నిర్ధారణ అయింది. ఈ మేరకు బైడెన్ కార్యాలయం తాజాగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై 2లో..


## మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు



మన గళం, చండీగఢ్: పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసే మరో గూఢచార నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు కీలక సమాచారాన్ని లీక్ చేసిన ఇద్దరిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురుదాస్పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, 2లో..

### ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో

# వారం పాటు వర్షాలు



మన గళం, అమరావతి : రాగల 2 నుంచి 3 రోజులలో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కోమెరిన్ ప్రదేశంలోని మరికొన్ని ప్రాంతాలు, దక్షిణ, చమధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. అంతేగాక పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానికి అనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో సగటు సముద్రమట్టానికి 1.5 నుండి 5.8 కిలోమీటర్ల మధ్యలో ఉపరితల చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది.

వచ్చే వారం రోజుల పాటు ఆంధ్రాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణం కేంద్ర వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు చాన్స్ ఉందని అంచనా వేసింది. 2లో..



### నంది అవార్డులపై

## కీలక ప్రకటన

మన గళం, అమరావతి : ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ నంది అవార్డులపై కీలక ప్రకటన చేశారు. త్వరలోనే నంది అవార్డులను ప్రకటిస్తామని అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమను నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. భైరవం సినిమా ట్రైలర్ లాంచ్ కార్యాక్రమంలో మంత్రి 2లో..



### భారత్ ఏమైనా

## ధర్మసత్రమా?

శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

మన గళం, న్యూఢిల్లీ : "ప్రపంచంలోని శరణార్థుల ందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," 2లో..




## ఆ నలుగురిని కస్టడీకి ఇవ్వండి

మన గళం, అమరావతి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు. వీరు నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని సిట్ బృందం పేర్కొంది. మద్యం ముడుపులు, 2లో..

## ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు

- ఆ మూడు డిమాండ్లపై నెలకొన్న సస్పెన్స్!
- ప్రభుత్వం ముందు 15 డిమాండ్లు



మన గళం, అమరావతి : ఏపీలోని ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్యను సద్దుమణిగించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఐక్యవేదికతో ప్రభుత్వం చర్చలు సాగిస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు ప్రతిపాధించిన పలు డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ..కొన్ని అంశాల్లో మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం ముందు 15 డిమాండ్లను ఉంచినట్టు తెలుస్తోంది. వాటిలో ముఖ్యంగా ఉపాధ్యాయుల బదిలీల్లో 2లో..

### జైశంకర్‌పై రాహుల్

## తీవ్ర వ్యాఖ్యలు



2లో..

మన గళం, న్యూఢిల్లీ : కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శల పర్వం కొనసాగుతోంది.

# బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని ఆందోళన

మొదటిపేజీ తరువాయి


పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తాజాగా స్పందించారు. బైడెన్ ఆరోగ్యం పట్ల ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. 'అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్య పరిస్థితి గురించి విని ఆందోళన చెందాను. ఆయన త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. బైడెన్‌కు ప్రొస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. మూత్ర సంబంధ లక్షణాలు కనిపించడంతో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ వ్యాధి బయటపడినట్లు పేర్కొంది. ఈ క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపింది. దీనికి సంబంధించి చికిత్స అందించే విషయమై ఆయన కుటుంబ సభ్యులు వైద్యులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది. మరోవైపు బైడెన్ అనారోగ్యంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు తెలిసి తాను, మెలానియా చాలా బాధపడ్డామని, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బైడెన్ కుటుంబానికి తాము అండగా ఉంటామని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బైడెన్ పోరాట యోధుడని, క్యాన్సర్‌ను ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారని చెప్పారు.

# మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు

కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. 19 నుంచి 20 ఏళ్ల వయస్సున్న ఇద్దరు యువకులు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలతోపాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌లో సైనిక దళాల కదలికలు, కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు అందించారని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు. నిఘా సంస్థల సమాచారం ఆధారంగా వారి మొబైల్ ఫోన్లు పరిశీలించగా పాక్‌కు గూఢచర్యం వహిస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. కాగా, మూడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది లైవ్ కార్ట్రిడ్జ్‌లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారి బ్యాంకు ఖాతాలకు లక్ష బదిలీ అయ్యిందని బోర్డర్ రేంజ్ డీఐజీ సతీందర్ సింగ్ చెప్పారు. గత 20 రోజులుగా పాకిస్థాన్‌కు రహస్య సమాచారాన్ని వారు లీక్ చేస్తున్నారని ఆరోపించారు. గురుదాస్‌పూర్ పోలీసులు దీనిని ఛేదించారని తెలిపారు. నిందితులైన యువకులు డ్రగ్స్‌కు బానిస అయ్యారని అన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలిసే అవకాశమున్నదని వెల్లడించారు.

# జైశంకర్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు





మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడానికి ముందే కేంద్రం ఆ సమాచారాన్ని పాక్‌కు తెలియజేయడం తప్పిదమే కాకుండా నేరమని అన్నారు. "విదేశాంగ మంత్రి నిశ్శబ్దం కేవలం సమాచారాన్ని వెల్లడించడం కాదు, అది విపత్కరం" అని రాహుల్ గాంధీ తాజా ట్వీట్‌లో పేర్కొన్నారు. గతంలో అడిగిన ప్రశ్ననే మళ్లీ అడుగుతున్నానని, పాకిస్థాన్‌కు ముందుగానే సమాచారం తెలిసినందు వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? ఇది తప్పిదం కాదు, నేరం. దేశానికి నిజం తెలియాలని ఆ ట్వీట్‌లో విదేశాంగ మంత్రిని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ విమర్శలపై బీజేపీ వెంటనే స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను విపక్ష నేత వక్రీకరిస్తున్నారని, ఆయన ఇలాంటి ప్రశ్నలు వేస్తున్న సమయం చూస్తే దురుద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారనే విషయం అవగతమవుతోందని తప్పుపట్టింది. జైశంకర్ మీడియాతో మాట్లాడినప్పటి వీడియోను రాహుల్ గాంధీ గత శనివారం నాడు షేర్ చేశారు. "ఆపరేషన్ ప్రారంభంలో పాకిస్థాన్‌కు మెసేజ్ పంపాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద దాడి చేస్తామే కానీ మిలిటరీ మీద కాదని చెప్పాం. అందువల్ల మిలిటరీ ఈ విషయంలో జోక్యానికి దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయితే మంచి మాటలు చెవికెక్కని విధానాన్నే వాళ్లు ఎంచుకున్నారు" అని చెబుతున్నట్టుగా ఉన్న వీడియోను రాహుల్ షేర్ చేశారు. దాడికి ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం నేరమని, భారత ప్రభుత్వం ఈ పని చేసిన విషయాన్ని విదేశాంగ మంత్రి బహిరంగంగానే అంగీకరించారని రాహుల్ పేర్కొన్నారు. ఫలితంగా ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందో చెప్పాలని ప్రశ్నించారు.

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?

మొదటిపేజీ తరువాయి

అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు – వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు



కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది. తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

# ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వారం పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాల సమయంలో 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.ఇక ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి ఉపరితల ఆవర్తనం, దక్షిణ కోస్తాంధ్ర తీరం రాయలసీమ మీదుగా ఉత్తర అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్రమట్టానికి 1.5 నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో.. సోమవారం, మంగళవారం, బుధవారం తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. సోమవారం తెలంగాణలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఈ 11 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు

మొదటిపేజీ తరువాయి

పారదర్శకత, పీఆర్‌సీ, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు, సహా మరి కొన్ని అంశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు పెట్టిన చాలా డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. ప్రధాన డిమాండ్లైన ఫౌండేషన్ స్కూల్స్ రద్దు, బదిలీల మార్గదర్శకాల్లో సవరణలు, ఇంగ్లీష్ మీడియం అమలు విషయంలో ఉపాధ్యాయ సంఘాల పట్టుపట్టాయి. హై స్కూల్ లలో 45 మంది విద్యార్థులు దాటిన తరగతులకు రెండో సెక్షన్ పెట్టే అశంతో పాటు సమాంతర మాధ్యమంగా తెలుగు మీడియంలో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మూడు అంశాలపై ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రకటించాల్సిందే అని ఉపాధ్యాయ సంఘాలు పట్టుబట్టాయి. ఈ మూడు అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున తమకు నేరుగా మంత్రి నారా లోకేష్ తో సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరుతుంది.

# ఆ నలుగురిని కస్టడీకి ఇవ్వండి


మొదటిపేజీ తరువాయి

కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని.. అందువల్లే నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అప్పుడు మాత్రమే ఈ కేసు తదనంతర దర్యాప్తుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సిట్ పిటిషన్‌పై రేపు (మంగళవారం) విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాజ్‌కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఈరోజు ఏసీబీ కోర్టు విచారణకు రాగా.. కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈడీ తరఫు న్యాయవాదులు కోరారు. విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (మంగళవారం) వాయిదా వేసింది. ఇదే సమయంలో నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఆసక్తికరంగా మారింది.

# నంది అవార్డులపై మంత్రి దుర్గేష్ కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

దుర్గేష్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో అద్భుతమైన అందాలు ఉన్నాయని, అక్కడ సినిమా షూటింగులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీరికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి పాలసీ తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ లాగానే విశాఖపట్నాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. చాలా కాలంగా మూలన పడిన నంది అవార్డులను పునరుద్ధరిస్తామని తెలిపారు. త్వరలోనే నంది అవార్డులను ప్రకటిస్తామని కూడా అన్నారు. సినిమా పరిశ్రమకు చెందిన ముఖ్యమైన ప్రొడ్యూషర్లు, దర్శకులు, నటీనటులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్లాన్లు వేస్తామని అన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధికి నూటికి నూరు శాతం కృషి చేస్తామని చెప్పారు.



కాగా, నంది అవార్డులకు చాలా ఏళ్ల చరిత్ర ఉంది. 1964 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సినిమాలకు నంది అవార్డులు ఇస్తోంది.

మంగళవారం
20 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆదర్శ నేత సుందరయ్య అడుగుజాడల్లో పయనిద్దాం

**– సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్**



మనగళం, కర్నూలు : నగరంలోని కొత్త బస్టాండ్ సుందరయ్య సర్కిల్లో సిపిఎం పార్టీ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు అధ్యక్షతవహించారు. వర్ధంతి కార్యక్రమ ప్రారంభానికి ముందు నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి డి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, టి రాముడు, సిహెచ్ సాయిబాబాలు మాట్లాడుతూకామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నీతి నిజాయితీ నిరాడంబరతకు ఆయనకు ఎవ్వరూ సాటి లేరన్నారు. సుందరయ్య తనకు పిల్లలు పుడితేఎక్కడ స్వార్థం పెరుగుతుందో అనే ఆలోచనతో తను పెళ్లి చేసుకునే సందర్భంలో ఆయనభార్య అంగీకారంతో ఇద్దరూ మాట్లాడుకుని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని భారతదేశ ప్రజలే మనపిల్లలుగాభావించిసమసమాజ స్థాపన కోసం ప్రజలందరికీతిండి ఇల్లు విద్య వైద్యం ఉపాధి కులం మతం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని భార్యను ఒప్పించిన మహా నాయకుడు చిన్నతనం నుండి దళిత బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటం చేశాడు. పార్లమెంటుకు సైకిల్ పైన వెళ్లి పార్లమెంటులో ప్రజల సమస్యలను త్రాగునీరు సాగునీరు రైతులకు గిట్టుబాటు ధర ప్రాజెక్టుల నిర్మాణంపై ఆయన చట్టసభల్లో మాట్లాడుతున్నప్పుడు నెహ్రూ ఆయన చెప్పే విషయాలను నోట్ చేసుకుని చట్టసభల్లో మిగతా సభ్యులకు సుందరయ్య చెప్పిన విషయాలను అర్థం చేసుకొని ఆయనలాగా మాట్లాడాలని ఆదర్శంగా చెప్పేవాడన్నారు. సుందరయ్య మరణించి 40 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన ఆదర్శలను భారతదేశ కార్మిక కర్షక రైతు, ఉద్యోగవర్గాలు ఆయన త్యాగాన్ని కొనియాడుతున్నాయన్నారు. సుందరయ్య గారు తన చివరి శ్వాస వదిలేవరకు సమ సమాజ నిర్మాణంసోషలిజంఅజేయమంటూ పెట్టుబడుదారుల గుండెల్లో దడ పుట్టించిన మహా నేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క అధికారాన్ని కాపాడుకోవడం కోసం కులాన్ని మతాన్ని అడ్డం పెట్టుకొని మత విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేటర్ శక్తుల సహకారంతో ధనం మదంతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నది భారత ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఓటు రాజకీయాలు చేస్తున్నారు. ఓటు రాజకీయాలు చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి ఇలాంటి రాజకీయ విధానాలు మారాలంటే సుందరయ్య గారు చూపినటువంటి అడుగుజాడల్లో పయనించి సమ సమాజ స్థాపన సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం కృషి చేయాలని ప్రజలకుపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్ వేరొక సమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం మల్లికార్జున విష్ణుమూర్తి విజయుడు చెన్నయ్య టికె మధు ఎన్ ఇసాక్ చిన్న మద్దిలేటి శేఖర్ మధు తదితరులు పాల్గొన్నారు

# 22న జిల్లా మహానాడు




మన గళం,కర్నూలు : తెలుగుదేశం పార్టీ ”కర్నూలు జిల్లా ‘మహానాడు ‘ ఈ నెల 22-05-20255 ఉదయం 10 గంటల నుండి కర్నూలు నగరంలోని కమ్మసంఘం కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు, ఈ మహానాడు కార్యక్రమమునకు హాజరు కావాల్సిందిగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ శ్రేణులకు కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అదేశానుసారం, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం స్థాయి మహానాడు కార్యక్రమాలు మే నెల 18,19,20, తేదీలలో నిర్వహించబడుతున్నాయని, ఇప్పటికే కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాల మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మిగిలిన నియోజకవర్గాల్లో కూడా పూర్తి కానున్నాయని, నియోజకవర్గాలు పూర్తి అయిన తర్వాత 22-05-2025న జిల్లాస్థాయి మహానాడును కర్నూలు జిల్లా కమ్మసంఘం కళ్యాణమండపంలో నిర్వహించడం జరుగుతుందని, అన్ని స్థాయిలలోని పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

# సమస్యను పరిష్కరించండి



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : తమ గ్రామ సమస్యను పరిష్కరించండని పలువురు జిల్లా కలెక్టర్ ఎస్.రంజిత్ భాషాను కోరారు. సోమవారం ఈ మేరకు వారు కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చెట్నహళ్లి గ్రామ సర్వే నంబర్ 113=3.54 ఎకరాలు దళితులు ఇల్లు ముందున్న ఎస్సీ ల్యాండ్ సీలింగ్ (రస్తా పరంపోగు) భూమిని దళితులు గడ్డివాములు వేసుకొని జీవనం కొనసాగిస్తూ ఉండేవారన్నారు. అదేవిధంగా అన్ని కులాలు చనిపోతే అక్రమంగా ఇక్కడే పూడ్చేవారన్నారు. శవాలను పూడ్చడం వల్ల అపరిశుభ్రత ఏర్పడి దళితులు ఎంతో అనారోగ్యానికి గురవుతుంటే, దళితులు ఇళ్ళ ముందు చనిపోయిన వాళ్లను పూడ్చకూడదని 2018 సంవత్సరం నుండి ఎన్నో ఉద్యమాలు చేస్తే అప్పట్లో ఉన్న మండల అధికారులు గ్రామ సర్వేనెంబర్ 125,126 = 3.54 సెంట్లు భూమిని స్మశాన వాటికని కేటాయిస్తే, ఈ భూమిని పెద్ద పంపయ్య, విఆర్వో భీమన్న గౌడ్ ,త/పే. పెద్ద బసన్న గౌడ్, తెలుగు భీమయ్యలు ఆక్రమించుకొని ఉన్నారు.వాళ్ళని భూమి నుండి తొలగించాలని అప్పటి అధికారులు నోటీసులు జారీ చేసిన వదలకుండా ఉన్నారన్నారు. అప్పటినుంచి అన్ని కులాల వారు అక్కడే పూడ్చుకుంటూ ఉండేవారన్నారు. తమది ఇతర కులం వారు అక్రమంగా స్మశానం కానటువంటి 113 సర్వే నంబర్ లోనే పూడుస్తూ అవసరమైతే దళితులు ఇళ్ల కడుపు మొద్దులకే పూడ్చి, ఇళ్ళ ముందే పుర్రెలు, ఎముకలు,మనిషి కళేబరాలు పడేసి వెళ్తూ ఉన్నారన్నారు. అయితే 125,126 సర్వే నంబర్ లో ఉన్న స్మశాన వాటికకు రోడ్డు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అయితే దళితులు ఇల్లు ముందు ఉన్న 113 సర్వే నంబర్ రస్తా పరంబోక స్థలాన్ని 03-02-2025 వ తేదీన ఆ గ్రామానికి చెందిన బి.సి కులాలు కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తే దళితులు అడ్డుకున్నారన్నారు. అపరిశుభ్రంగా ఉన్నటువంటి 113 సర్వే నెంబరు గల రస్తా పోరంబోకు భూమిని సర్వే చేపించి,శుభ్రం చేసి ఎస్సీ కమ్యూనిటి హాలు నిర్మిస్తే రోగాలు రావని, సర్వే నంబర్ 125 126 = 3.54 ఎకరాలు భూమి ప్రభుత్వం గ్రామ స్మశానానికి ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని గ్రామీన ఉపాధి హామీ పథకం కింద శుభ్రం చేపించి,తాత్కాలిక గరుసు రోడ్డు వేసి అక్కడే శవాలను పూడ్చే విధంగా తొందరగా చర్యలు చేపట్టి, దళితులు జీవించే హక్కును కోల్పోకుండా కాపాడాలని 04-02-2025 వ తేదీ నుండి స్థానిక ఎమ్మార్వోకి,ఆదోని సబ్ కలెక్టర్, అలాగే మీకు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ వారికీ, తాము ఎన్నో అర్జీలు పెట్టిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రత్యేకంగా కర్నూలు జిల్లా కలెక్టరైన మీకు ఈ సమస్యను తొందరగా పరిష్కారం చేయాలని మూడుసార్లు అర్జీ పెట్టినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో ఎవరైన చనిపోతే చాలా ఘర్షణలు రోజూ చోటుచేసుకుంటూ, లిచెట్లపల్లి గ్రామంలో దళితులకు రేషన్ సప్లై, తాగునీటి సరఫరా నిరాకరించి మెయిన్ రోడ్డు మీదకి దళితులు కూరగాయలకు వెళితే కొనేందుకు రావద్దని 9 కులాలవారు హుకుం జారీ చేస్తున్నారన్నారు. కావున ఈ సమస్యను పరిష్కారం తప్పకుండా చేయాలని ధర్నా అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

# పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయండి

- పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో మంత్రి టీ.జీ. భరత్
- పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత వారిదే బాధ్యత
- గార్బేజ్ పాయింట్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి
- ప్రభుత్వ ఆస్తులపై బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే చర్యలు తీసుకోండి



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు, మేస్త్రిలతో పారిశుద్ధ్యంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయని, వాటిపై పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పునరావృతం అవుతున్న సమస్యలు ఫిర్యాదులు వచ్చేంత వరకు వేచి ఉండకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో పారిశుద్ధ్య మెరుగుపడకపోతే, ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత సిబ్బందే బాధ్యత అని, వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పారిశుద్ధ్యంలో విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, రహదారులపై చెత్తా వేసే వారిని గుర్తించి హెచ్చరించాలని, అయినప్పటికీ వినకపోతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులు, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించే వారిపై సైతం చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించొద్దని ఆదేశించారు. సిసి కెమెరాలకు అడ్డంగా ఏవైనా బ్యానర్లు కడితే ఆ సమయంలో అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే బ్యానర్లు కట్టిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మురుగు కాలువలపై ఆక్రమణలు, కాలువలు ఎక్కుతక్కులను సరిచేయించుకునే బాధ్యత పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్తా సేకరణ వంద శాతం చేపట్టాలని, రహదారులపై, మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేస్తే కలిగే అనర్థాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తద్వారా కర్నూలుతో పాటు సమీప మున్సిపాలిటీల్లో వెలువడే వ్యర్థాలతో విద్యుత్ తయారు చేయవచ్చన్నారు. మురుగు కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్‌లను తొలగించేందుకు ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఇంచార్జీ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక సర్వేయర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ పోస్టర్ విడుదల




మన గళం,కర్నూలు సిటి : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో విజయవాడ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ పిలుపునిచ్చారు. కర్నూలు బిక్యాంపు కార్యాలయంలో చలో విజయవాడ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. జూన్ 5 వ తేదీన విజయవడలో జరిగే సమావేశంలో పీఆర్సీ, ఐఆర్, డిఏ మరియు పెండింగ్ లో ఉన్న బకాయిలపై చర్చించి తీర్మానించనున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాల కోసం పోరాడే ఒకే ఒక సంఘం ఏపీజీఈఏ అని బంగి శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరి సురేష్ రెడ్డి, సిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ నాయుడు మరియు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
కర్నూల్ న్యూస్
మంగళవారం
20 - 05 - 2025


# మెప్మా ఆధ్వర్యంలోని ఉత్పత్తులను కొనుగోలు చేయండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేసి విక్రయిస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేయాలనిజిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైస్టోర్ యాప్ లో విక్రయిస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్ లో ఓపెన్ చేసి జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేసే ఉత్పత్తులను మైస్టోర్ యాప్ ఆన్లైన్ మాధ్యమంలో విక్రయించడం జరుగుతుందని తద్వారా వారికి చేయూత ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ యాప్ లో ఇప్పటి వరకు 1200 వరకు ఉత్పత్తులను నాణ్యమైన పద్ధతిలో తయారు చేసి విక్రయించడం జరుగుతుందన్నారు. మైస్టోర్ లో బుక్ చేసే ఉత్పత్తులను థర్డ్ పార్టీ ప్రతినిధుల ద్వారా వినియోగదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మైస్టోర్ యాప్ లో విక్రయిస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్ లో ఓపెన్ చేసి జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**– మండల, జిల్లా కార్యాలయాల్లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయండి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : రానున్న 3 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం అధిక వర్షాల పట్ల అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలను జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో జిల్లాలో ఈదర గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో 24/7 సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు అందులో ఉన్న సిబ్బంది పేరు, ఫోన్ నెంబరుతో సహా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. జిల్లాలో సుమారుగా 25 వేల వరకు మట్టి మిద్దెలు ఉన్నాయని అధిక వర్షాల వల్ల ఇళ్లలో ఉండడం సబబు కాదన్న విషయాన్ని విఆర్ఓల ద్వారా వారికి తెలుపుతూ అందుకు తగ్గ నోటీసులు జారీ చేసి సదరు కాపీని ఇంటికి కూడా అతికించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 21 వాగులు, కాలువలు ఉన్నాయని అందులో గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వాగుల ద్వారా వచ్చే నీరు కుందూ నదిలో కలుస్తున్నందున పరీవాహక ప్రాంతాల పరిసరాలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిడుగు పాటు వల్ల ఏ ఒక్కరూ మృతి చెందకూడదనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఏ మండలంలో, ఏ గ్రామంలో పిడుగు పాటు పడే అవకాశం ఉందన్న ఖచ్చితమైన సమాచారం ముందస్తుగా ఇవ్వడం జరుగుతుందని సదరు సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు అందజేసి ఏ ఒక్కరూ ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పాడి పశువులను కూడా జాగ్రత్తగా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కలిపిస్తున్న ఘనత చంద్రబాబుదే

**– ఎం.పి బస్తిపాటి నాగరాజు**

మనగళం, కర్నూలు :రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కలిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఖ్యాతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిఎస్సీ అభ్యర్థులకు నెల రోజుల పాటు కలిపిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎం.పి ఉచిత శిక్షణ తరగతుల పై నిర్వాహకులు, అభ్యర్థులతో చర్చించి, అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ బుక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాలన సాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు.



# ల్యాప్ టాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు :ల్యాప్ టాప్ లను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన ల్యాప్ టాప్ లను ఇద్దరు విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ల్యాప్ టాప్ లు వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.

# మిగులు భూములకు వెళ్లే దానికి రోడ్డు సౌకర్యం కల్పించండి



మనగళం, కర్నూలు :రైతులు రోడ్డు దాటి అవతలికి పోవడానికి అడ్డంగా ఉన్న విద్యుత్తు వైర్లను తొలగించి రైతులకు సౌకర్యం కల్పించాలి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ రంజిత్ భాషకు ఏపీ రైతు సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందించారు. కర్నూలు రూరల్ మండలం నూతనపల్లె గ్రామ రైతులు హైవే రోడ్డు కొరకు విలువైన భూములు ఇచ్చిన వారికి మిగిలిన భూములకు సాగుకు వెళ్లడానికి రోడ్డు వేసి సౌకర్యం కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, జిల్లా నాయకులు జి ఆంజనేయులు నూతన పల్లె గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పల్లె నుండి హైవేకు వెళ్లడానికి రోడ్డు ఎత్తుగా ఉండడం వలన హైవేకు రైతులు పోలేక పోతున్నారన్నారు. హైవే రోడ్డు ఎక్కడానికి అనుకూలంగా రోడ్డు వేయాలని తెలిపారు. రోడ్డు నుండి అవతలికి పోవడానికి అండర్ బ్రిడ్జి వేసినప్పటికీ రోడ్డు సౌకర్యం లేక రైతులు పొలాలకు పోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైవే రోడ్డుకు అవతల పక్కన 300 ఎకరాలు పైగా సన్న, చిన్న కారు రైతుల భూములు ఉన్నట్లు తెలిపారు. అత్యధిక భూములలో బోరు బావులు ఉన్నట్లు తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు రకరకాల పంటలు రెండు కార్లు పంటలు పండిస్తారు అటువంటి భూములకు వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు దగ్గర కరెంటు తీగలు కిందికి వేలాడటం వలన రోడ్డు దాటడం కష్టంగా ఉన్నట్లు వారు తెలిపారు. కరెంటు తీగలు అడ్డంగా ఉన్నాయి రోడ్డు సక్రమంగా లేదు ఫలితంగా రోడ్డు అవతల భూములు సాగు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు వడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే హైవే రోడ్డుకు భూములు త్యాగం చేసిన రైతులకు వారి సొంత భూములకు పోవడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కరెంటు తీగలు కిందికి వేలాడకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ రంజిత్ భాష విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించి తక్షణమే నూతన పల్లె గ్రామ రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని నేషనల్ హైవే పిడిని ఆదేశించారు. కరెంటు తీగలు అడ్డంగా ఉన్నటువంటి వాటిని తొలగించి ప్రమాదము లేకుండా చర్యలు చేపట్టాలని ఎస్ ఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు కృష్ణయ్య ఖాజా నజీర్ ఆంజనేయులు త్రినేత్ర రాముడు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన తేజస్విని వీణ



మనగళం, కర్నూలు :కర్నూలుకు చెందిన తేజస్విని వీణ సివిల్ ఇంజినీరింగ్ లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. సి వినాయకులు, కుసుమ కుమారి దంపతుల కుమార్తె అయిన తేజస్విని ప్రొఫెసర్ డా. వీర సుదర్శన్ రెడ్డి ప్రధాన మార్గ దర్శకత్వంలో, ప్రొఫెసర్ డా. శశిధర్ సహా మార్గ దర్శకత్వంలో క్వార్ట్ సైట్ వ్యర్థాలను ఫైన్ అగ్రిగేట్ బదులుగా ఉపయోగించి హై పర్ఫార్మెన్స్ కాంక్రీట్ బలం మరియు దీర్ఘ కాలికత అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా ఆమెను అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# డిఎస్సీ అభ్యర్థులకు నెల రోజుల పాటు కలిపిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సందర్శించిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు




మన గళం కోడుమూరు: కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఖ్యాతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిఎస్సీ అభ్యర్థులకు నెల రోజుల పాటు కలిపిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు గారు సందర్శించారు ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు గారు ఉచిత శిక్షణ తరగతుల పై నిర్వాహకులు అభ్యర్థులతో చర్చించి, అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ బుక్కులను అందజేశారు అనంతరం ఎం.పి నాగరాజు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కలిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని మండిపడ్డారు జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదని విమర్శించారు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాలన సాగిస్తుందన్న ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ రెడ్డి గారు, కళాశాల ఫిజికల్ లెక్చరర్ ఉచిత శిక్షణ ట్రైనర్ కళ్యాణ్ కుమార్ గారు, డీఎస్సీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

బహుప్రాయోజితాలు.. తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తా డు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్థమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్ధేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్ధతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయంలో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# మానవతా దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి

**– పిజిఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి**

**– పిజిఆర్ఎస్ కు 213 దరఖాస్తులు**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం, నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 62 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15 శాతం సేకరించడం జరిగిందని పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 13,724 పెండింగ్ ఉందని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి 2367 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 712, సిటిజెన్ ఈకేవైసి 2,34,772 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ 7800, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 626 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు :

1) దొర్నిపాడు మండలం చాకిరాజువేముల గ్రామ కాపురాస్తురాలు రమాదేవి తన భర్త మరణించి సంవత్సరం అవుతుందని... తనకు ఇద్దరు పిల్లలున్నారని ఎలాంటి జీవనాధారం లేని నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) బేతంచెర్ల మండల కేంద్రంలోని కాపురస్తూరాలు పద్మావతమ్మ తనకు సర్వే నంబర్ 527/1%దీ% లో 0.42 సెంట్లు బేతంచెర్ల బైపాస్ రోడ్డు కు తీసుకున్నారని... సంబంధిత పొలంలో బావి మరియు ఒక రూం ఉందనీ పొలానికి మాత్రమే డబ్బులు మంజూరు చేశారు కానీ బావికి రూంకి డబ్బులు మంజూరు చేయలేదని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) కోవెలకుంట్ల మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ రెహమాన్ తనకు సర్వే నంబర్ 55/%బూ3బూ% లో 1.36 సెంట్ల పట్టా భూమి ఉన్నదనీ... సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు ఆన్లైన్లో, రెవెన్యూ రికార్డులలో పట్టా భూమిగా ఉందనీ... ఆన్లైన్లో నిషేధిత భూమి నుంచి తొలగించవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 213 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా నిర్వహించిన మినీ మహానాడు

మన గళం డోన్ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, డోన్ నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి మార్గదర్శనంలో, ప్రజాదరణ పొందిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నేతృత్వంలో,డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ వేదికగా మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పార్టీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ సభ, శ్రీ నందమూరి తారకరామారావు గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ,ఆపరేషన్ సింధూరులో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించడమైనది అనంతరంఈ మహానాడు సభలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ముఖ్య నాయకులు నియోజకవర్గ అభివృద్ధిపై చేసిన కృషిని ప్రజలముందు ఉంచారు. భవిష్యత్ కార్యాచరణపై విశ్లేషణ జరిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ సుజాతమ్మ గారు మాట్లాడుతూ ఈ సభ మాకు ఒక శక్తి పంపిణీ కేంద్రంగా మారింది.మా ధ్యేయం,ప్రజలతో ఉండటం. మీరు ఇచ్చే మద్దతే మా బలమవుతుంది." ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేస్తున్నాడు"డోన్ నియోజకవర్గం అభివృద్ధి, యువత భవిష్యత్, వ్యవసాయాన్ని బలోపేతం చేయడం %–% ఇవే మా లక్ష్యాలు. గౌరవనీయులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోంది. మహానాడు ద్వారా పార్టీ కార్యకర్తల్లో ఉన్న స్ఫూర్తి కనిపించింది. ప్రతి కుటుంబం కలిసికట్టుగా ఉండాలంటే, మంచి పాలనఅవసరం.మీ ఆశీస్సులతో డోన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం," అని తెలిపారు.ఈ మహానాడు కార్యక్రమంలో డోన్ నియోజకవర్గానికి చెందిన





ప్రతి మండలానికి మరియు గ్రామానికి చెందిన కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను తీర్చాలని ఎంపవో ను కలిసిన కేడీసీ బృందం


మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు కోడుమూరు అభివృద్ధి కమిటీ వారు అగ్రికల్చర్ ఆఫీసర్ రవి ప్రకాష్ సార్ గారికి రైతుల విత్తనాల కొనుగోలు రసాయనిక ఎరువుల వాడకం నాణ్యమైన విత్తనాలు అందక రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దేశానికి వెన్నెముక అయినటువంటి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే రైతులకు కొన్న విత్తనాలకు సరైన బిల్లులు చెల్లించకపోవడం మొదలైన సమస్యలపై చర్యలు తీసుకోవాలని కే డి సి వారు వినతి పత్రము సమర్పించడం జరిగినది. త్వరలో రైతులకు ఒక అవగాహన సభ ఏర్పాటు చేయగలరని మనవి చేయగా సానుకూలంగా స్పందించారు. ఇందులో కేడీసీ అధ్యక్షులు డాక్టర్ షాకీర్,



జనరల్ సెక్రెటరీ బి జయన్న బలరాం, ఉషనప్ప స్వామి, జిపి వీరన్న భాస్కర్, హర్ష తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో పెద్దపులి సంచారం

మనగళం శ్రీశైలం : శ్రీశైలం దేవస్థానం పరిధిలోని భ్రామరీ పుష్ప వనం వద్ద ఆదివారం ఉదయం 9.30 గంటల సమయంలో పెద్దపులి సంచరించటాన్ని కొందరు సెల్ఫోన్లో చిత్రీకరించారు. ఈ మధ్యకాలంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో తరచుగా చిరుత పులులు మాత్రమే తారసపడ్డాయి. మల్లమ్మ కన్నీరు సమీపంలోని పుష్పవనం వద్ద పట్టపగలే పెద్దపులి సంచరించడంతో భక్తులు స్థానికులు భయందోళన చెందారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకొని పరిశీలిస్తున్నారు.





# శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (18.05,2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం . ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో





స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# ఆకస్మిక తనిఖీ



మనగళం శ్రీశైలం : పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఈ రోజు (17.05.2025) రాత్రి అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకుసూచించారు. అదేవిధంగా అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (18.05.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.





# ఆదర్శ నేత సుందరయ్య అడుగుజాడల్లో పయనిద్దాం




. మన గళం డోన్ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు %ూ.ూ%.చిన్న రహిమాన్ అధ్యక్షత వహించారు.వర్ధంతి కార్యక్రమ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు కొండయ్య గారు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సీపీఎం పార్టీ పట్టణ మండల కమిటీ సభ్యులు శివరాం, భాస్కర్ రెడ్డి,గారు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నీతినిజాయితీ నిరాడంబరతకు ఆయనకు ఎవ్వరూ సాటి లేరు సుందరయ్య తనకు పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం పెరుగుతుందో అనే ఆలోచనతో తను పెళ్లి చేసుకునే సందర్భంలో ఆయన భార్య అంగీకారంతో ఇద్దరూ మాట్లాడుకుని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని భారతదేశ ప్రజలే మన పిల్లలుగా భావించి సమసమాజ స్థాపన కోసం ప్రజలందరికీ గూడు, కూడు, విద్య వైద్యం ఉపాధి కులం మతం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని భార్యను ఒప్పించిన మహా నాయకుడు చిన్నతనం నుండి దళిత బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటం చేశాడు. పార్లమెంటుకు సైకిల్ పైన వెళ్లి పార్లమెంటులో ప్రజల సమస్యలను త్రాగునీరు సాగునీరు రైతులకు గిట్టుబాటు ధర ప్రాజెక్టుల నిర్మాణంపై ఆయన చట్టసభల్లో మాట్లాడుతున్నప్పుడు నెహ్రూ ఆయన చెప్పే విషయాలను నోట్ చేసుకుని చట్టసభల్లో మిగతా సభ్యులకు సుందరయ్య చెప్పిన విషయాలను అర్థం చేసుకొని ఆయనలాగా మాట్లాడాలని ఆదర్శంగా చెప్పేవాడు.సుందరయ్య గారు మరణించి 40 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన ఆదర్శాలను భారతదేశ కార్మిక, కర్షక, ఉద్యోగ వర్గాలు ఆయన త్యాగాన్ని కొనియాడుతున్నాయి. సుందరయ్య గారు తన చివరి శ్వాస వదిలేవరకు సమ సమాజ నిర్మాణం సోషలిజం అజేయమంటూ పెట్టుబడుదారుల గుండెల్లో దడ పుట్టించిన మహా నేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క అధికారాన్ని కాపాడుకోవడం కోసం కులాన్ని మతాన్ని అడ్డం పెట్టుకొని మత విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేటర్ శక్తుల సహకారంతో ధనం మదంతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నది భారత ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఓటు రాజకీయాలు చేస్తున్నారు. ఓటు రాజకీయాలు చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి ఇలాంటి రాజకీయ విధానాలు మారాలంటే సుందరయ్య చూపినటువంటి అడుగుజాడల్లో పయనించి సమ సమాజ స్థాపన సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,రైతు సంఘం మండల కార్యదర్శి నాగమద్దయ్య,అబ్దుల్లాతిఫ్, రామ్మూర్తి,తారకరామ్ నగర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా,మా భాష,నాగ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులను పరిష్కరిస్తాం



మనగళం కర్నూలు :ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు పలు సమస్యలపై అర్జీలను అందించారు. కర్నూలు మండలం నూతనపల్లి గ్రామ రైతులు టి. రాముడు, పకీరయ్య, కృష్ణయ్య తదితరులు మా గ్రామములోని రైతుల నుండి"ఎన్ హెచ్ 340సి రోడ్డు నిర్మాణానికి గాను భూసేకరణ క్రింద భూములను తీసుకున్నారని మిగులు భూములకు రోడ్డు సౌకర్యం కల్పించారు కానీ రోడ్డు కింద ఉన్న బ్రిడ్జి నుండి వ్యవసాయం కొరకు వెళ్లేందుకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. గోనెగండ్ల మండలం పెద్ద నెలటూరు గ్రామ నివాసి చాకలి నరసింహులు నాకు సర్వేనెంబర్ 181/1 లో 6 ఎకరాల 20 సెంట్లు భూమి కలదు నా భూమిని మా గ్రామంలోని వేరే వారు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, నాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామ నివాసి చాకలి భీమన్న మాకు మాలపల్లి గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 93/బి నందు 58 సెంట్లు భూమి కలదు. ఈ భూమి నా పేరు మీద రిజిస్ట్రేషన్ అయ్యి ఉన్నది, కానీ ఈ భూమి 22ఏ నిషిద్ధ భూముల జాబితాలో చేర్చారు, నా భూమిని 22ఏ నిషిద్ధ భూముల జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 128 ఫిర్యాదులు.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.



మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :

1)కర్నూలు జోహారాపురం కు చెందిన శ్రీనివాసులు, క్రిష్ణగిరి గ్రామానికి చెందిన ఆవుల రామాంజనేయులు కలిసి 7 మంది నుండి మొత్తం సుమారు రూ. 10 లక్షల వరకు డబ్బులు తీసుకొని వెల్దుర్తి, చిట్యాల, సూదే పల్లె, అమకతాడు పాఠశాలల్లో అటెండర్లుగా , రికార్డ్ అసిస్టెంట్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో నకిలీ పత్రాలు సృష్టించి మా పిల్లలకి ఉద్యోగాలు ఇప్పించి మభ్యపెట్టి 7 నెలలు పాఠశాలల్లో పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశారని డోన్ మండలం కు చెందిన ఎరుకల శేషన్న ఫిర్యాదు చేశారు.

2) ఓరకల్లు మండలం , కన్నమడకల గ్రామానికి చెందిన రామకృష్ణ అను వ్యాపారి 95 షేర్ల నకిలీ ఉల్లి విత్తనాలు ఇచ్చి పలువురు రైతులను మోసం చేశాడని , కడప జిల్లా , పెండ్లి మర్రి గ్రామానికి చెందిన నాగ మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు.

3) ఇల్లు కట్టిస్తామని చెప్పి ఒక వ్యక్తి అడ్వాన్సుగా డబ్బులు తీసుకొని ఇంతవరకు ఇల్లు కట్టించకుండా మోసం చేస్తున్నాడని గూడూరు కు చెందిన యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

4) నా తమ్ముడు విరుపాక్షి తో కలిసి డబ్బులు అవసరం ఉందని బంగారు ఆభరణాలు తీసుకెళ్లి కర్నూలు ఫెడ్ బ్యాంక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నాము. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడానికి బ్యాంకు కు వెళ్ళినప్పుడు నాకు తెలియకుండానే మా బంగారు ఆభరణాలు రిలీజ్ చేసి ఇచ్చినట్లు తప్పుగా నమోదు చేసిన బ్యాంక్ అధికారుల మీద చర్యలు తీసుకుని నా బంగారు ఆభరణాలు తిరిగి ఇప్పి%శీ%చగలరని కర్నూల్ మండలం, నిడ్జూర్ గ్రామానికి చెందిన టి. నాగేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

5) నా తమ్ముళ్ళ పొలం దాటి పూర్వం నుండి నా పొలానికి రస్తా ఉంది. నా తమ్ముళ్లయిన శ్రీరాములు, రాముడు, నర్సింహులు నన్ను నా పోలానికి పోనీయకుండా రస్తా లేదంటూ అడ్డుపడుతున్నారని న్యాయం చేయాలని కర్నూలు మండలం, జి . సింగవరం గ్రామానికి చెందిన ఈ. మద్దిలేటి ఫిర్యాదు చేశారు.

6)మా కోడలు సంధ్య మమ్మల్ని సరిగా చూసుకోవడం లేదని ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా కౌన్సిలింగ్ చేయాలని గోనెగండ్ల మండలం, పెద్ద మర్రివీడు గ్రామానికి చెందిన కే. లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు.

7)మా నుండి ఉల్లిపాయల సరుకు తీసుకున్న నంది ఆనియన్ ట్రేడర్స్ వారు మాకు డబ్బులు ఇవ్వడం లేదు . మార్కెట్ యార్డ్ లో దాదాపు 50 మంది కమీషన్ ఏజెంట్ల నుండి రూ. 1 కోటి 80 లక్షల రూపాయల ఉల్లిపాయల సరుకు తీసుకొని మాకు డబ్బులు ఇవ్వడం లేదు . డబ్బులు అడిగితే నష్టం వచ్చిందని మోసం చేయాలనే ఉద్దేశంతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని కర్నూల్ బుధవారం పేటకు చెందిన సాంబశివుడు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ లు పాల్గొన్నారు.


# విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం




మనగళం, నంద్యాల :ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదుదారులు అందించిన అర్జీలను విచారణ చేసి వారికి చట్టపరంగా న్యాయం చేస్తామని అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 67 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

# శ్రీశైలంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సస్పెన్షన్

మనగళం శ్రీశైలం:శ్రీ శ్రీశైల ఆలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అయ్యాన ను అధికారులు సస్పెన్షన్ చేశారు ఆలయంలోపలికి 15 మంది అన్యమతస్తులను అనుమతించడంతో. ఆలయంలోపల అన్యమతస్తులు కదలికలలు గుర్తించారు నిన్న కూడా కొంతమంది అన్నే మతస్తులు వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు మార్చుకోకుండా ఆలయ లో అదేవిధంగా వ్యవహరించినందుకు ఆలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అయ్యాను సస్పెన్షన్ చేసినట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.




# త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు

మనగళం మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గం

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : తట్టు-రూబెల్ల వ్యాధి నివారణకు టీకా తీసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమం (2025-26)లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గమన్నారు. 9 నెలల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు యం.ఆర్.1,2 వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తట్టు-రూబెల్లా వ్యాధిని రూపుమాపేందుకు గాను నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు గాను 0-5 సం.ల పిల్లలకు తప్పనిసరిగా 3 టీకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 0-5 సం.ల పిల్లలు 2,34,282 మంది ఉన్నారని అందులో (9-59నెలల) వారికి 27,540 మందికి, రెండవ టీకా 26,410 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. చాలా మంది రెండు టీకాలు మాత్రమే తీసుకొని ఆపేస్తున్నారని అలా కాకుండా మొత్తం మూడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అందుకు మొదటి విడత మే 26 నుండి 31 మే వరకు, రెండవ రౌండు 23వ తేది జూన్ నుండి 28 జూన్ వరకు, మూడవ రౌండు జూలై 21వ తేది నుండి జూలై 26వ తేది వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు జిల్లాలో ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. 2026వ సంవత్సరం లోపు తట్టు, రూబెల్లా వ్యాధిని నిర్మూలించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ మేరకు ఐసిడిఎస్, పంచాయితీ రాజ్, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్లు సహకరించి మూడు విడుతలు గా జరిగే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# గోరంట్ల గ్రామంలో రైతులకు నకిలీ పత్తి విత్తనాలు కొనరాదని సూచించిన కోడుమూరు ఎంపవో

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామంలో రైతులతో నకిలీ పత్తి విత్తనాలు మరియు లూజు పత్తి విత్తనాలు మరియు బిల్లు లేనటువంటి పత్తి విత్తనాలను ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి ఎవరైనా గ్రామాల్లో అమ్మిన ఎడల అలాంటివి కొనరాదని అట్టి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గోరంట్ల గ్రామస్తులతో మాట్లాడడం జరిగినది అలాగే మండలంలో ఎక్కడైనా కూడా అనుమతులు లేకుండా ఇంట్లో తెచ్చిపెట్టుకొని పత్తి విత్తనాల అమ్మిన వాటిని గ్రామంలో ఉన్నటువంటి ఆర్ఎస్కే సిబ్బందికి గాని మండల వ్యవసాయ అధికారి దృష్టికి గాని మండలంలో ఉన్నటువంటి రైతులు తీసుకురావలసిందిగా కోరుచున్నాను.ప్రత్తి అధికంగా సాగు చేసే గ్రామాలలో అనుమతులు లేని ప్రతి విత్తనాలు అమ్మడానికి ఆస్కారం ఉన్నందున ఎవరు కూడా అలాంటి విత్తనం ను కొనరాదని దానిమీద వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా మండలంలోని రైతులకు తెలుపుతున్నాము రైతులు నాణ్యమైన విత్తనాలనుకుని వచ్చిన అధికంగా పండించి మంచి లాభాలు తెచ్చుకోవాలని వారు సూచించారు





ఈ అవగాహన కార్యక్రమంలో రైతులు స్థానికూరు పాల్గొన్నారు

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కలలుగన్న సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి




మనగళం, నంద్యాల :నంద్యాల పట్టణంలో కామ్రేడ్. పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సభలో పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. నరసింహ, కె. మహమ్మద్ గౌస్, పి. వెంకటలింగం, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, భాస్కరాచారి, జైలాన్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, శివలింగం,రామాంజనేయులు, బాలదుర్గన్న సునీత, షమీమ్, లలితమ్మ, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించగా అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజులు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సుందరరామిరెడ్డిగా పుట్టి సమాజంలో ఉన్న అణగారిన వర్గాలకు అందరి అభివృద్ధికై పాటుపడి సుందరయ్యగా పేరు మార్చుకుని, స్వాతంత్ర ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ వారి నుండి ప్రభుత్వం చేతులు మారుతుంది తప్ప పేద ప్రజల స్థితిగతులు అభివృద్ధికై ప్రభుత్వ పాలన సాగడం లేదని పోరాడటమే సంపూర్ణ స్వాతంత్రాన్ని తీసుకురాగలమని, ప్రభుత్వాలను మార్చగలమని ప్రజలకు పిలుపునిచ్చిన గొప్ప మేధావి పుచ్చలపల్లి సుందరయ్య ను లోక్సభలో మొట్టమొదటి ప్రతిపక్షనేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశంలో ఉన్న వారందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సొంత ఆస్తులను మొత్తం దానం చేసిన మహోన్నతుడని, అయన కలలుగన్న సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని, సమాజ మార్పులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రస్తుతమున్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు రైతులకు ప్రజలకు అనేక ఇబ్బందులను కలిగించేలా పాలన సాగిస్తుందని ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్ని సమపాల్లో దొరికినప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని అటువంటి సమాజం రావాలంటే ప్రస్తుతం ఉన్న సమాజాన్ని మార్చక తప్పదని భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కమిటీ సుందరయ్య గారు కలలుగన్న సోషలిస్టు రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేసి పోరాటానికి సిద్ధమై సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వాడ వాడలా వీధిలో ప్రజాసంఘాలు నిర్మించి సమస్యల సాధనకై కృషిచేసి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేయడమే పనిగా పార్టీ కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# అప్పుల ఊబిలో జెన్కో

మనగళం, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్కో) అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బొగ్గు అందించే సంస్థలకు, సరఫరా చేసే కంపెనీలకు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకుంది. జెన్కో నుంచి విద్యుత్ను వాడుకుంటున్న డిస్కంలు నిధులను మాత్రం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో అప్పులతోనే సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడుతోందని అధికారులు చెబుతున్నారు. సుమారు రూ.30 వేల కోట్ల వరకు జెన్కో అప్పుల్లో ఉంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు జెన్కో ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. విజయవాడలోని నార్లా తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్టిటిపిఎస్), నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్డిఎస్టిపిపి), కడపలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్(ఆర్టిపిపి) ఉన్నాయి. వీటికి తెలంగాణలోని సింగరేణి, ఒడిశాలోని మహానది బొగ్గు గనుల నుంచి బొగ్గు రావాలి. రైల్వే లైన్ల ద్వారా, షిప్ల ద్వారా గానీ బొగ్గు చేరుతోంది. ఈ సరఫరా చేసే కంపెనీలకు జెన్కో వేల కోట్లలో బకాయిలు ఉంది. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో బకాయిలు పెట్టలేదని అధికారులు చెబుతున్నారు. కోల్ కంపెనీలతో పాటు గనుల నుంచి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు కూడా పెద్ద మొత్తంలో బకాయి పడింది. దీంతో ప్లాంట్లకు చేరాల్సిన బొగ్గు ఆలస్యమవుతోంది. నెల్లూరులోని కృష్ణపట్నం పోర్ట్ నుంచి ఆర్టిపిపికి సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్కు సుమారు రూ.200కోట్ల వరకు జెన్కో బకాయి పడి ఉంది. ఈ బకాయి పేరుకుపోవడంతో ఆ కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆర్టిపిపికి సరఫరా తగ్గడంతో ప్లాంట్లో బొగ్గు నిల్వలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. ఎన్టిటిపిఎస్లో 10 రోజులకు, ఎస్డిఎస్టిపిఎస్లో 6 రోజులకు సరిపడ బొగ్గు ఉంది.ఆర్టిపిపిలో ఒక్క రోజుకు కూడా సరిపోయే బొగ్గు లేకపోవడం గమనార్హం. ఈ ప్లాంట్లో మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయి. 210 యూనిట్లు 5తో పాటు 600 యూనిట్ ఒకటి ఉంది.ఒక రోజుకు 28,500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఇక్కడ అవసరం. కానీ అక్కడ కేవలం 17,109 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. గనుల నుంచి వచ్చిన బొగ్గును కోల్ స్టోరేజ్లో ఉంచి ప్లాంట్లలో వాడతారు. కానీ బొగ్గు లేకపోవడంతో వచ్చింది వచ్చినట్లే నేరుగా ఉపయోగిస్తున్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు సిపిఎం ఆఫీసు నందు నేడు దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కోడుమూరు సుందరయ్య భవన్ నందు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజా అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య గారికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు గఫూర్ మియ.కార్యదర్శి. కె. రాజు. మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య గారు నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో పెద్ద భూస్వామ్య కుటుంబంలో జన్మించారు చదువుకున్న దశలో విద్యార్థి పోరాటంలో చురుగ్గా పాల్గొని తర్వాత కాలం పార్టీకి సేవ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ప్రారంభించారు అప్పుడు వ్యవసాయ కూలీలు పేదలు పడుతున్న ఇబ్బందులను చూసి ఎంతో బాధపడి అందరూ సమానమే అనేటటువంటి నినాదంతో ముందుకెళ్లారు ఆయన తన యావదాస్తిని పేద ప్రజలకు పంచిపెట్టారు ఆయన అసలు పేరు సుందర రామిరెడ్డి తన పేరుకు చివర్న రెడ్డి అనే అక్షరంతో పేదలంతా దూరం అవుతారని భావించి సుందరయ్య అని పేరు నామకరణం చేసుకున్నారు అప్పటినుండి దక్షిణ భారతదేశంలో సిపిఎం పార్టీని ముందుకు నడిపించడంలో ముఖ్య పాత్ర పోషించారు ఆయన సహధర్మచారిని వివాహం చేసుకునేటప్పుడు పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని ఒప్పించుకొని మరి వివాహం చేసుకున్నారు ఎందుకంటే తనకు పిల్లలు పుడితే పిల్లలపై మమకారంతో ఉద్యమానికి తీరని లోటు జరుగుతుందని అంతటి సాహసానికి ఒడిగట్టారు ఆ మహానుభావుడు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనప్పుడు పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారు అలాంటి మహానుభావుడు చేసిన పోరాట ఫలితమే ఈరోజు ఎంతోమంది పేదలు బడుగు బలహీన వర్గా లకు న్యాయం జరిగింది అలాంటి మహానుభావుని స్మరించుకోవడం మన అందరి బాధ్యత ఆయన ఆశయాలను ముందుకు సాగిస్తామని నాయకులు అన్నారు ఇటువంటి గొప్ప నాయకుని ఆశయాలను అందరూ పాటిస్తూ వారి అడుగుజా డలో అందరూ కలిసి నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే లక్ష్మన్న సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న సిపిఎం పార్టీ సభ్యులు శ్రీరాములు. నాగరాజు గిడ్డయ్య. కల్లపరి అశోక్ బుడ్డప్ప.చేనేత కార్మికులు అందరూ పాల్గొన్నారు




## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య గారి అడుగుజాడల్లో పయనిద్దాం. సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ పిలుపు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు సిపిఎం నాయకులు శాంతన్న, సుంకన్న లు అధ్యక్షత వహించారు ముందుగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్, సిపిఎం సీనియర్ నాయకులు దానమన్న లు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు నీతి నిజాయితీ నిరాడంబరతకు ఆయనకు ఎవ్వరూ సాటి లేరు సుందరయ్య తనకు పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం పెరుగుతుందో అనే ఆలోచనతో తను పెళ్లి చేసుకునే సందర్భంలో ఆయనభార్య అంగీకారంతో ఇద్దరూ మాట్లాడుకుని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని భారతదేశ ప్రజలే మన పిల్లలుగా భావించి సమసమాజ స్థాపన కోసం ప్రజలందరికీ తిండి,ఇల్లు,విద్య వైద్యం, ఉపాధి, కులం, మతం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని భార్యను ఒప్పించిన మహా నాయకుడు చిన్నతనం నుండి దళిత బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటం చేశాడు పార్లమెంటుకు సైకిల్ పైన వెళ్లి పార్లమెంటులో ప్రజల సమస్యలను త్రాగునీరు సాగునీరు రైతులకు గిట్టుబాటు ధర ప్రాజెక్టుల నిర్మాణలపై ఆయన చట్టసభల్లో మాట్లాడుతున్నప్పుడు నెహ్రూ ఆయన చెప్పే విషయాలను నోట్ చేసుకుని చట్ట సభల్లో మిగతా సభ్యులకు సుందరయ్య చెప్పిన విషయాలను అర్థం చేసుకొని ఆయనలాగా మాట్లాడాలని ఆదర్శంగా చెప్పేవాడు సుందరయ్య గారు మరణించి 40 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన ఆదర్శాలను భారతదేశ కార్మిక, కర్షక, రైతు,ఉద్యోగ,వర్గాలు ఆయన త్యాగాన్ని కొనియాడుతున్నాయి. సుందరయ్య గారు తన చివరి శ్వాస వదిలేవరకు సమ సమాజ నిర్మాణం సోషలిజం అజేయమంటూ పెట్టుబడుదారుల గుండెల్లో దడ పుట్టించిన మహా నేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క అధికారాన్ని కాపాడుకోవడం కోసం కులాన్ని మతాన్ని అడ్డం పెట్టుకొని మత విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేటర్ శక్తుల సహకారంతో ధనం, మదంతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నది, భారత ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఓటు రాజకీయాలు చేస్తున్నారు ఓటు రాజకీయాలు చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి ఇలాంటి రాజకీయ విధానాలు మారాలంటే సుందరయ్య గారు చూపినటువంటి అడుగుజాడల్లో పయనించి సమ సమాజ స్థాపన సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు గోపి, మల్లికార్జున, బాలు, మద్దిలేటి, మోహన్, రామాంజనేయులు, మనోహర్ అమ్మ, గుంతన్న, గోపాల్, మొదలగు వారు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310